Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, జూలై 31, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలిక నిలిపివేత



శ్రీనగర్: పహల్గాం, బాల్తాల్ మార్గాల్లో అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. బుధవారం తెల్లవారుజామునుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముందు జాగ్రత్త చర్యగా నిలిపివేసినట్లు జమ్మూ కశశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధూరి తెలిపారు. రెండు మార్గాల్లోనూ కురుస్తున్న భారీ వర్షాలు బేస్ క్యాంపుల నుంచి యాత్రికుల రాకపోకలను ప్రభావితం చేశాయన్నారు. పరిస్థితి మెరుగుపడేవరకు బాల్తాల్, నున్వాన్ బేస్ క్యాంపుల వైపు ఎలాంటి రాకపోకలను అనుమతించబోని తెలిపారు. ఈ విషయంలో యాత్రికులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తామని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడితే యాత్రను తిరిగి ప్రారంభించే విషయాలను కూడా యాత్రికులకు తెలియజేస్తామన్నారు. జూలై మూడో తేదీన ప్రారంభమైన ఈ యాత్ర ఆగస్టు 9వ తేదీతో ముగియనుంది.

# అరచేతిలో గ్రేటర్ హైదరాబాద్



**హైదరాబాద్ నగర పౌరులకు శుభవార్త. జీహెచ్‌ఎంసీ త్వరలో 'ఒక నగరం.. ఒక వెబ్‌సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో కొత్త డిజిటల్ వేదికను ప్రారంభించనుంది. దీని ద్వారా ఇంట్లో నుంచే మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలు పొందవచ్చు, ఫిర్యాదులు చేయవచ్చు. ఫోన్ నంబర్‌తో లాగిన్ అయి ఆస్తిపన్ను, జనన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు వంటి వివరాలను చూసుకోవచ్చు, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సేవల్లోని లోపాలను సరిచేస్తూ, మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే ఈ కొత్త వేదిక లక్ష్యమని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు.**

**హైదరాబాద్, జూలై 30, (వాయిస్‌టుడే)**

హైదరాబాద నగరవాసులకు గుడ్‌న్యూస్. ఇక నుంచి ఇంటి నుంచే పలు రకాల పౌర సేవలు పొందవచ్చు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు 'ఒక నగరం.. ఒక వెబ్‌సైట్.. ఒక మొబైల్ యాప్' నినాదంతో సరికొత్త డిజిటల్ వేదికను జీహెచ్‌ఎంసీ త్వరలో ప్రారంభించనుంది. దీని ద్వారా ప్రజలు జీహెచ్‌ఎంసీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే తమ మొబైల్ ఫోన్ ద్వారా అన్ని పౌర సేవలను పొందవచ్చు, సమస్యలపై ఫిర్యాదులు కూడా చేయవచ్చు.వినియోగదారులు తమ ఫోన్ నంబర్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఆ నంబర్‌కు అనుసంధానించబడిన అన్ని వివరాలు ఒకేచోట చూసుకోవచ్చు. వీటిలో ఆస్తిపన్ను, ఇంటి నిర్మాణ అనుమతులు, పెంపుడు జంతువుల లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్స్,గుత్తేదారుల కాంట్రాక్టులకు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్లు, క్రీడలకు సంబంధించిన సభ్యత్వాలు వంటివి ఉంటాయి. అవసరమైనప్పుడు ఈ వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కొన్ని రకాల సేవలకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా అందుబాటులోకి వస్తాయి. ఫిర్యాదుల పరిష్కారం కోసం సమీకృత కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు.ప్రస్తుతం జనన, మరణ

(మిగతా 2వ పేజీలో)







## రాజాసింగ్ రీ ఎంట్రీకి ప్రయత్నిస్తున్నారా..?

**గోషామహల్‌లో ఉప ఎన్నిక రాదన్న ఎమ్మెల్యే**

**బీజేపీ నాయకత్వం పిలిస్తే కలవడానికి సిద్ధమని వ్యాఖ్య**

హైదరాబాద్: గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తిరిగి కమలం గూటికి చేరడానికి ప్రయత్నిస్తున్నారా? బీజేపీ జాతీయ నాయకత్వం ఆహ్వానిస్తే కలవడానికి సిద్ధమవుతున్నారా.. అంటే ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే అవుననే అనిపిస్తోంది. పార్టీ అధిష్టానంపై ధిక్కార స్వరం వినిపించి బహిష్కరణ వేటుకు గురైన రాజాసింగ్ మళ్లీ కాషాయతీర్థం పుచ్చుకునే దిశగా

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ ధారాదత్తం చేసింది

**పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను మేం తిరిగి తీసుకొస్తాం**

**రాజ్యసభలో అమిత్ షా**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో 16 గంటల చర్చకు ప్రభుత్వం తరఫున సమాధానంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే అని ధ్వజమెత్తారు. " దేశ భద్రత అనేది కాంగ్రెస్ ప్రాధాన్యతాంశాల్లో అస్సలు లేదు. ఓటు బ్యాంక్, బుజ్జగింపు రాజకీయాలు మాత్రమే కాంగ్రెస్ అజెండా. వీటిపై మాత్రమే కాంగ్రెస్ దృష్టిపెట్టి జాతీయభద్రత వంటి మిగతా కీలకాంశాలను

(మిగతా 2వ పేజీలో)



## లిక్కర్ స్కామ్.. 11 కోట్లు స్వాధీనం

**బెజవాడకు నగదు, వరుణ్ తరలింపు**

**12 అట్ట పెట్టెల్లో నోట్ల కట్టలు**

**ఫామ్‌హౌస్ యజమాని కసిరెడ్డి మిత్రుడే**

**విజయవాడకు నగదు, వరుణ్ తరలింపు**

**ఏసీబీ కోర్టుకు సిట్ సమాచారం**

అమరావతి:దేశంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి. కానీ మొట్టమొదట సారిగా స్కామ్‌కు సంబంధించిన నగదు పెద్ద మొత్తంలో దర్యాప్తు అధికారులకు దొరికిపోయింది. కేసులో నిందితుడు ఇచ్చిన సమాచారంతో జరిపిన సోదాల్లో నోట్ల కట్టలు వెలుగు చూశాయి. జగన్ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపులు వసూలు చేసి దాచిన రూ.11 కోట్ల నగదు డంప్ బయటపడింది. హైదరాబాద్ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో

(మిగతా 2వ పేజీలో)



# ఉచితాల కోసం కొత్త డిస్కమ్

- రాష్ట్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలని సూచన
- వ్యవసాయానికి, ఇళ్లకు, స్కూళ్లు, కాలేజీలకిచ్చే ఉచిత విద్యుత్ దీని పరిధిలోకి..
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తప్పనిసరి అని స్పష్టీకరణ
- రుణాలపై వడ్డీ భారం తగ్గేలా చర్యలు చేపట్టాలన్న సీఎం
- విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం భట్టితో కలిసి సమీక్ష

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్) ఏర్పాటు కానుంది. వ్యవసాయానికి, ఇళ్లకు 200 యూనిట్ల వరకు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌ను పర్యవేక్షించేందుకు వీలుగా ఒక ప్రత్యేక డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇది రాష్ట్రం యూనిట్‌గా పని చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షిస్తుందని చెప్పారు. డిస్కమ్‌ల స్థితిగతులు, ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడాలంటే విధిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.దవివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించుకునేందుకు వీలుగా రీస్ట్రక్చరింగ్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీలు హరీశ్, కృష్ణభాస్కర్.. డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, రెడ్‌కో ఎండీ అనిల

(మిగతా 2వ పేజీలో)

## పోరుబాటలో పార్టీ సైతం

- బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చలో ఢిల్లీ
- ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొననున్న పీసీసీ చీఫ్, ఇతర నేతలు
- ధర్నా కోసం ప్రత్యేక రైలు.. ప్రతి జిల్లా నుంచి 50 మంది తరలింపు
- సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ భేటీ

2లో

## అపార వనరులున్నాయ్.. పెట్టుబడులతో ఏపీకి రండి

- సింగపూర్ పర్యటన చివరి రోజు దిగ్గజ సంస్థలు, బ్యాంకర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- రాష్ట్రంలో ప్రాంతాలవారీగా పెట్టుబడుల అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్.. 4 రోజుల్లో 26 భేటీలు
- పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు



అమరావతి:రాష్ట్రంలో అపార వనరులున్నాయని, వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. సింగపూర్ పర్యటనలో చివరిరోజు బుధవారం పలు దిగ్గజ సంస్థలు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లతో చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వర్తక, వాణిజ్య, పరిశ్రమల ఏర్పాటు అవకాశాలు, అందుబాటులో ఉన్న వనరుల గురించి వివరించారు. ప్రాంతాల వారీగా పారిశ్రామిక, వాణిజ్య ప్రణాళికలను

(మిగతా 2వ పేజీలో)



పోరుబాటలో

# పార్టీ సైతం

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. వచ్చే నెల 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కార్యాచరణలో పాలుపంచుకోవాలని నిర్ణయించింది. మూడురోజుల పాటు కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే మకాం వేయనున్నారు. ఆగస్టు ఆరో తేదీన జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో పార్టీ శ్రేణులు పాల్గొనేలా.. ప్రత్యేక రైలులో ప్రతి జిల్లా నుంచి కనీసం 50 మందిని పంపనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రత్యేక రైలు ఈనెల ఆరో తేదీ ఉదయం కల్లా ఢిల్లీ చేరుకునేలా సమన్వయం చేయనుంది. ఢిల్లీలో పోరాటం నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టనున్న జనహిత పాదయాత్ర షెడ్యూల్‌ను కుదించారు. వాస్తవానికి ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు ఆరు ఉమ్మడి జిల్లాల్లోని ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో జరగాల్సిన ఈ పాదయాత్రను వచ్చే నెల నాలుగో తేదీకి కుదించారు. నాలుగో తేదీ సాయంత్రం పాదయాత్ర ముగిసిన వెంటనే ముఖ్య నేతలు ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులతో పాటు ముఖ్య నాయకత్వమంతా ఢిల్లీలోనే ఉండి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగస్వాములు కావాలని పీసీసీ పిలుపునిచ్చింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, పాదయాత్ర, ఢిల్లీ టూర్, నామినేటెడ్ పదవులపై చర్చించేందుకు కాంగ్రెస్ కీలక నేతలు బుధవారం సమావేశమయ్యారు. సీఎం నివాసంలో గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ పాల్గొన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. నామినేటెడ్ పదవుల కోసం జిల్లా ఇన్‌చార్జుల నుంచి వచ్చిన జాబితాలను మీనాక్షి, మహేశ్‌గౌడ్‌లు ముఖ్యమంత్రికి అందజేశారు. ఆయన వీటిని పరిశీలించి తుది జాబితాను ఖరారు చేస్తారని, వారం, పది రోజుల్లో కార్పొరేషన్ డైరెక్టర్లు, బోర్డు సభ్యులను అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. ఇక ఢిల్లీ వేదికగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బీసీ రిజర్వేషన్ల పోరాట ప్రణాళికను కూడా ఈ సమావేశంలో ఖరారు చేశారు. ఈ నెల ఐదో తేదీన పార్లమెంటు ఉభయసభల్లో ఈ అంశం చర్చకు వచ్చేలా వాయిదా తీర్మానం కోసం పార్టీ తరఫున పట్టు పట్టాలని, ఆరో తేదీన జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని, ఏడో తేదీన రాష్ట్రపతిని కలవాలని నిర్ణయించారు.

## రాజాసింగ్ రీ ఎంట్రీకి ప్రయత్నిస్తున్నారా..?

(మొదటి పేజీ తరువాయి)



పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ పిలిస్తే రాజీనామా చేయడానికి గల కారణాలు, రాష్ట్ర పార్టీ నాయకుల తీరు గురించి వివరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ రాజాసింగ్ ఆసక్తికరమైన వాఖ్యలు చేశారు. 'నా వైపు నుంచి కూడా కొన్ని తప్పులు దొర్లాయి. అధిష్టానానికి కొందరు నాపై తప్పుడు సమాచారం చేరవేశారు'అని తాజాగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. ఈ వ్యాఖ్యలను పరిశీలిస్తే ఆయన మనసు మార్చుకునేందుకు, తిరిగి బీజేపీ గూటికి చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. 'ఉప ఎన్నిక వస్తుందని కొంత మంది పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అంటున్నారు. నేను పార్టీకి మాత్రమే రాజీనామా చేశాను. ఎమ్మెల్యే పదవికి కాదు. స్పీకర్‌కు లేఖ ఇవ్వలేదు. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే అక్కడెక్కడా ఉప ఎన్నిక రాలేదు. గోషామహల్‌లో ఎలా వస్తుందో నాకు తెలియడంలేదు. మరో మూడేళ్లు నేనే ఎమ్మెల్యేగా ఉంటాను. ఉప ఎన్నిక ప్రసక్తే రాదు'అని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీలో మిత్రులతోపాటు శత్రువులు ఉన్నారని, వాళ్లే మీడియాకు లీకులిస్తూ, వాటిని ఢిల్లీలో ఫిర్యాదు చేస్తారని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు ఫోన్ చేశారంటూ సామాజిక మాధ్యమాల్లో జరిగిన తప్పుడు ప్రచారంతో నా రాజీనామాను అధిష్టానం ఆమోదించిందని పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో రాజీనామా ఇచ్చాననేది వివరణ ఇచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నానని చెబుతున్నారు. తెలంగాణలో బీజేపీకి ఎవరి వల్ల నష్టం జరుగుతుంది, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఎలాంటి అవమానాలు జరుగుతున్నాయనే అంశాలను వివరిస్తానని రాజాసింగ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ధారాదత్తం చేసింది

(మొదటి పేజీ తరువాయి)

గాలికొదిలేసింది. దీంతో ఉగ్రవాదం విపరీతంగా విస్తరించింది. దీనికి ఏకైక కారణం కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు, పేలవమైన రాజకీయ విధానాలు. కాంగ్రెస్ ఘోర తప్పిదాల కారణంగానే కశ్మీర్‌లో కొంతభాగం మన చేజారింది. అలా కాంగ్రెస్సే పాకిస్తాన్‌కు పీఓకేను అప్పగించింది. వాళ్లు ఇచ్చిన పీఓకేను మేం తిరిగి తీసుకొస్తాం. ఘటన జరిగాక సమీక్ష జరపడం కాంగ్రెస్ విధానం. అసలు అలాంటివి సంభవించకుండా ముందే అప్రమత్తంగా ఉండటం మా నైజం" అని అమిత్ షా అన్నారు. "పహల్గాం పాశవిక హత్యాకాండలో అమాయకులు చనిపోయారు. వాళ్ల తలకు గురిపెట్టి మరీ ఉగ్రవాదులు తూటాలు పేల్చారు. అదే తీరులో ఆపరేషన్ మహాదేవ్‌లో పహల్గాం ఉగ్రవాదుల తలల్లోకి మేం కూడా తూటాలు దించాం. పహల్గాం బాధిత కుటుంబాలు కోరుకున్నది మేం నెరవేర్చాం. ఆపరేషన్ మహదేవ్‌లో అంతమైన ముగ్గురు ఉగ్రవాదులకు లష్కరే తోయిబాతో సంబంధాలున్నట్లు ఆర్మీ దర్యాప్తులో స్పష్టమైంది. మహిళలు, చిన్నారుల ఎదుట నీ మతమేంటి? అని అడిగిమరీ అమాయకుల ప్రాణాలు తీసిన పహల్గాం వంటి హేయమైన ఘటన గతంలో ఎన్నడూ జరగలేదు" అని అమిత్ షా అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్వయంగా వచ్చి మాట్లాడాలని విపక్షసభ్యులు పట్టుబట్టారు. ఆయన బదులు నేను మాట్లాడుతున్నానని అమిత్ షా సర్దిచెప్పే ప్రయత్నంచేసినా విపక్షసభ్యులు వినిపించుకోకుండా నిరసనగా వాకౌట్ చేశారు. తర్వాత అమిత్ షా తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# ఉచితాల కోసం కొత్త డిస్కమ్

(మొదటి పేజీ తరువాయి)

తదితరులతో సీఎం సమీక్ష జరిపారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తప్పనిసరి అని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లకు అదనంగా మరో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాలన్నీ తీసుకు రావడం వల్ల ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. డిస్కమ్‌ల పునర్వ్యవస్థీకరణతో వాటిపై ఉన్న రుణ భారం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. పది శాతం వడ్డీతో తీసుకున్న రుణాలతో డిస్కమ్‌లు డీలా పడ్డాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలన్నారు. రాష్ట్ర సచివాలయానికి కూడా సౌర విద్యుత్ అందించాలని, వెంటనే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో సోలార్ రూఫ్ టాప్ షెడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మూడేళ్లలో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించాలని చెప్పారు.


# లిక్కర్ స్కామ్.. 11 కోట్ల డంప్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది కాలంగా దాచిన ఈ నగదును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లిక్కర్ కేసులో నిందితుడైన వరుణ్ పురుషోత్తం(ఏ-40) ఇచ్చిన సమాచారం ఆధారంగా బుధవారం వేకువజామున సిట్ అధికారులు అధికారులు సోదాలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూచన మేరకు ఫామ్‌హౌసలో 12 బాక్సుల్లో జాగ్రత్తగా భద్రపరిచిన 11 కోట్ల రూపాయల నగదును సీజ్ చేశారు. లిక్కర్ స్కామ్‌లో కసిరెడ్డి దాచి ఉంచిన ముడుపులేనని సిట్ ఆధారాలతో బయటపెట్టింది. నాడు తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని వేల కోట్ల అవినీతికి పాల్పడిన జగన్‌పై 11 కేసులు నమోదు చేసిన సీబీఐ, ఆరు కేసులు పెట్టిన ఈడీ కూడా ఇన్ని కోట్ల రూపాయల నగదు సీజ్ చేయలేదు. దేశ చరిత్రలోనే ఇదే మొదటిసారి. మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3,500 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు సిట్ ప్రాథమికంగా నిర్ధారించిన విషయం తెలిసిందే. మద్యం కుంభకోణం బయటకు రాగానే ఇందులో కీలకంగా ఉన్న కొందరిని పెద్దలు విదేశాలకు పంపించేశారు. వీరిలో కొందరికి దుబాయ్‌లో గోల్డ్ కార్డు కూడా ఇప్పించినట్లు తెలుస్తోంది. ఇలా విదేశాలకు పరారైన వారిలో ఏ-40 వరుణ్ పురుషోత్తంపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. అలాగే విజయవాడ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉన్న నిందితులను బయటకు రప్పించే యత్నాలను అధికారులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా వరుణ్ పురుషోత్తం మంగళవారం రాత్రి దుబాయ్ నుంచి వస్తున్నట్లు తెలుసుకున్న అధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అతడ్ని అరెస్ట్ చేశారు. వరుణ్ ఇచ్చిన సమాచారంతో బుధవారం తెల్లవారుజాము రెండు గంటల సమయంలో శంషాబాద్ మండలం కాచారంలోని ఫామ్‌హౌసలో దాడులు నిర్వహించారు. నగదును స్వాధీనం చేసుకుని విజయవాడకు తరలించారు. మరింత సమాచారం కోసం సిట్ అ?ధికారులు వరుణ్‌ను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. నగదు బయటపడ్డ ఫామ్ హౌస్ యజమాని కుటుంబానికీ, రాజ్ కసిరెడ్డి కుటుంబానికీ మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ ఫామ్ హౌస్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ యజమాని తీగల బాల్‌రెడ్డి కుటుంబానికి చెందినది. ఆయన భార్య పేరిటే ఈ ఫామ్ హౌస్ ఉంది. తీగల బాల్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి సతీమణి దివ్యా రెడ్డి... ఇద్దరూ ఆరెట్ ఆస్పత్రిలో భాగస్వాములు కావడం విశేషం. ఈ పరిచయంతోనే... లిక్కర్ స్కామ్ నగదు దాచేందుకు వీరి ఫామ్‌హౌసను వాడుకున్నట్లు తెలుస్తోంది. ఫామ్ హౌస్‌లోని స్టోర్ రూమ్‌లో ఫైళ్లు, బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో ఈ నగదును దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు గుర్తించి జప్తు చేశారు. ఈ వివరాలను ఈడీకి సిట్ తెలియజేసింది.

# అపార వనరులున్నాయ్..పెట్టుబడులతో ఏపీకి రండి

సిద్ధం చేశామన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి అనువైన వనరుల గురించి వివరించారు. కీలక కంపెనీలైన క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టమెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం వేర్వేరుగా ముఖాముఖి చర్చలు జరిపారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు , డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స వంటి అంశాలపై క్యాపిటాల్యాండ్ ప్రతినిధులు సంజీవ్ దాస్‌గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంతో చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని వారికి సీఎం తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టుల ద్వారా అభివృద్ధికి రూపొందించుకున్న ప్రణాళికలనూ వారితో పంచుకున్నారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నై మధ్య ఎయిర్‌పోర్టు ఎకనామిక్ కారిడార్ గురించి కూడా చర్చించారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో తాము 30- 35 శాతం పెట్టుబడులు పెట్టామని క్యాపిటాల్యాండ్ ప్రతినిధులు చంద్రబాబుకు తెలిపారు. రియల్ ఎస్టేట్,పారిశ్రామిక రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థ సీఈవో మైక్ బార్క్‌లేతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయోడైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై చంద్రబాబు చర్చించారు. విశాఖ, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగాల్లో భాగస్వామ్యంతో వెళ్తే చక్కటి అవకాశాలు ఉంటాయని సీఎం తెలిపారు. సింగపూర్ గార్డెన్ సిటీ , జూపార్కు మోడళ్లను ఏపీలోనూ స్థాపించే అవకాశాలపై చర్చించారు. విశాఖలో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సీఎం కోరగా.. ఆ సంస్థ సుముఖత వ్యక్తం చేసింది. మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సీఎం సమావేశమయ్యారు.




లేపాక్షి, ఒర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, రక్షణ, సివిల్ ఏరోస్పేస్ కారిడార్ ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇన్‌ఫ్రా, క్లీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు పరిశీలిస్తామని కన్నన్ చెప్పారు. సింగపూర్ పర్యటన ముగించుకుని చంద్రబాబు బుధవారం రాష్ట్రానికి తిరుగు పయాణమయ్యారు. ఆయనకు సింగపూర్‌లోని తెలుగువారు ఘనంగా వీడ్కోలు పలికారు. 'జై సీబీఎన్' అని నినాదాలు చేశారు. ఇక్కడి ప్రజల ఆదారాభిమానాలు మరువలేనివని సీఎం అన్నారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్‌కు చెందిన పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేశ్ ఖన్నాతో చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ఎంఎసఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ సహకారాన్ని కోరారు. ఈ రంగంలో భాగస్వామ్యానికి, ఏపీఐఐసీతో జాయింట్ వెంచర్లకు టెమాసెక్ ఆసక్తి చూపింది. సమావేశంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీజేపీలో సినీ నటి ఖుష్బూకు మరో కీలక పదవి!

- తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమించిన బీజేపీ
- జేపీ నడ్డా ఆమోదంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన
- ఖుష్బూ సహా 14 మంది ఉపాధ్యక్షులుగా నియామకం



ప్రముఖ సినీ నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూకు పార్టీలో కీలక పదవి లభించింది. ఆమెను తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ బీజేపీ నిర్ణయం తీసుకుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఖుష్బూ సుందర్ సహా 14 మంది నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా మరో 14 మందితో కూడిన జాబితాను నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా, ఆమె పార్టీ జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా కూడా కొనసాగుతున్నారు.




## అరచేతిలో గ్రేటర్ హైదరాబాద్

ధ్రువీకరణ పత్రాలు, ఆస్తిపన్ను దరఖాస్తులన్నీ డిజిటలైజ్ అయ్యాయి. జీహెచ్ఎంసీ వెబ్‌సైట్, మైజీహెచ్ఎంసీ మొబైల్ యాప్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అయితే, ఈ సేవల్లో కొన్ని పరిమితులు, లోపాలు ఉన్నాయని, అవి పూర్తిస్థాయిలో ప్రజలకు ఉపయోగపడటం లేదని గుర్తించారు. ఈ లోపాలను సరిచేసి, మరిన్ని అదనపు ఫీచర్లతో కొత్త వేదికను తీసుకురావాలని కమిషనర్ కర్ణన్ నిర్ణయించారు. వినియోగదారులకు ఫోన్ నంబర్‌తో ప్రత్యేక ఖాతా ఉండేలా, వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, రసీదులు కనిపించేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఆయన సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)ని ఆదేశించారు. ఈ కొత్త వేదిక ద్వారా పౌర సేవలు మరింత సులభతరం, పారదర్శకం అవుతాయని ఆశిస్తోంది.ఇక హైదరాబాద్ జిల్లా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించడానికి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వాట్సప్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ప్రారంభించారు. ఇకపై ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే, 74166 87878 అనే వాట్సాప్ నంబర్‌కు నేరుగా పంపవచ్చు. ఈ వ్యవస్థ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వేగవంతమైన సమాచార మార్పిడిని సులభతరం చేస్తుందని అధికారులు తెలిపారు.

# సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



శేరిలింగంపల్లి, జూలై 30 (వాయిస్ టుడే): "సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సాయం చేయడమే కాదు. మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి మద్దతు ఇవ్వడం, సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడం" అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మానవ జీవితంలో సమాజమే కీలకమని, ఒంటరిగా కాకుండా సామూహికంగానే అభివృద్ధి చెందగలమన్నారు. బుధవారం గౌలిదొడ్డిలోని బ్రాహ్మణ సదనంలో సెంటర్ ఫర్ బ్రాహ్మిణ్ ఎక్స్ లెన్స్(సీబీఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది. అది ధనం రూపంలో కాకపోయినా, ఆత్మ సంతృప్తి రూపంలో, ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుంది. ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం నాకు ఎల్లప్పుడూ సంతృప్తినిచ్చే అంశం" అని చెప్పారు. "ఒక్కరిగా మనమేం సాధించలేం. అదే సమష్టిగా అడుగు ముందుకేస్తే అసాధ్యం అంటూ ఏదీ ఉండదు. వర్తమానంలో సమాజం పట్ల మన బాధ్యతలు ఏమిటి, భవిష్యత్తుకు ఎలా మార్గదర్శనం చేయగలమో తెలుసుకొని ఆ దిశగా పని చేయాల్సిన అవసరం మనందరిపై ఉంది" అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో కొందరూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించాం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేస్తున్నా" అని వివరించారు. "విద్యా, ఉపాధి రంగంలో బ్రాహ్మణ యువతను అత్యున్నత స్థాయికి చేరేలా మార్గ నిర్దేశం చేస్తున్న సీబీఈ సేవలు స్ఫూర్తిదాయకం. ఈ సంస్థ ద్వారా సమాజం కోసం తమ వంతుగా పాటు పడుతున్న రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులు, ఇతర నిపుణుల కృషి అనిర్వచనీయం. ఈ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సహకారంతో ఈ సంస్థ ద్వారా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. సీబీఈ ద్వారా సివిల్స్ కోసం సిద్ధమవుతున్న అయిదు మంది అభ్యర్థుల బాధ్యతను స్వీకరించేందుకు ముందుకొచ్చిన ప్రణీత్ కన్ స్ట్రక్షన్స్ అధినేత నరేందర్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణీదేవి, పురాణం సతీష్ కుమార్, వాలంటే టెక్నాలజీస్ సీఈవో, కో ఫౌండర్ విజయ్ వొద్దిరాజు, ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎస్ రావు, వేణుగోపాల చారి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఐవైఆర్ కృష్ణారావు, జ్వాలా నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి సత్యం శ్రీరంగం



కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్ నూతనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం చేతుల మిదాగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా ఎఎ . అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి,ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.




## డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయించండి

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద నుండి మోసపోయిన బాధితులకు న్యాయం చేయించాలని సిపిఐ నాయకులు జీడిమెట్ల గడ్డం మల్లేష్ బాధితులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ మరియు ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేయడం నేడు అది నకిలీగా తెలియడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, వారికి సాయం అందింతవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీలో యువకుల చేరిక

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి

జిన్నారం జులై 30 (వాయిస్ టుడే) : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీల యువత బిజెపి పార్టీలో చేరారు. బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన యువత బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు తమకు నచ్చినందుకు పార్టీలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా యువకులు చెప్పారు. ఈ సందర్భంగా బొల్లారం బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి యువత కృషి ఎంతో అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, మోహిత్ రాజ్ పుత్, సురేష్, పలువురు యువకులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ధైర్యంగా ఉండండి మీ వెన్నంటే మేమున్నాం : మాజీ మంత్రి హరీష్ రావు

జిన్నారం జులై 30 (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని గుమ్మడిదల గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 109 భూ సమస్యలపై బాధిత రైతులతో మాజీ మంత్రి హరీష్ రావును బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. రైతులు గత 50 ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగించుకుంటు ఉండగా రెవెన్యూ అధికారులు మాత్రం భూ పరిహారం లేదంటూ నిరాకరిస్తున్నారని వారు విన్నవించారు. దీనిపై హరీష్ రావు స్పందిస్తూ, తక్షణమే సంగారెడ్డి ఆర్డీవోతో చరవాణిలో మాట్లాడి 2013 మోక యాక్ట్ ప్రకారం భూమిని సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని అన్నారు. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, ఈ సమస్య పరిష్కారంలో అధికారులు కానీ ప్రభుత్వం నుంచి కానీ సరైన న్యాయం జరగకపోతే న్యాయపరంగా కూడా పోరాటం చేస్తానని, రైతుల వెన్నంటే నిలుస్తానని హామీ ఇచ్చారు.



## దేవాలయాల్లో వరస చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

### బంగారు, వెండి వస్తువులతో ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

శేరిలింగంపల్లి, జూలై 30(వాయిస్ టుడే): దేవాలయాలనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ ఏసీపి శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న కేసులో నిందితులు గాజులరామారం రోడా మేస్త్రి నగర్ కు చెందిన శుభం సింగ్,మొహమ్మద్ అన్వర్,ధర్మేష్ కుమార్ లను చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీటీవీ, క్లూస్ టీమ్ ఆధారంగా నిందితులను పట్టుకున్నామని తెలిపారు. విచారణలో భాగంగా పోలీసులు తమదైన శైలిలో నిందితులను విచారించగా, చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ ఆలయం,హుడా కాలనీ లోని సాయిబాబా ఆలయం తో పాటు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాలయాల్లో చోరీలు చేసింది తామేనని నేరం అంగీకరించారు. నిందితుల వద్ద నుండి బంగారు,వెండి వస్తువులతో పాటు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్న చందా నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.



## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తాం

శేరిలింగంపల్లి, జూలై 30 (వాయిస్ టుడే): హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లక్ష్మి గణపతి దేవాలయం, విద్యావాణి పాఠశాల నందు చెప్పటాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు సాగుతున్నామని,తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మౌలికవసతుల కల్పన కోసం కృషి చేస్తామని,అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, ధర్మారావు, సురేష్ గౌడ్, రాములు, కృష్ణ, ప్రసాద్, వెంకటేష్,అనంత్ రామ్,శ్రీనివాస్,రాజు మహిళలు పాల్గొన్నారు.



## టైక్వాండో పోటీలో వైష్ణవి బలంపియాడ్ రామంతపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బంగారం, రజతం పతకాలు

హిమాయత్ నగర్ మధీన పబ్లిక్ పాఠశాలలో జరిగిన 3వ ఒపెన్ తెలంగాణ రాష్ట్ర టైక్వాండో పోటీలో వైష్ణవి బలంపియాడ్ రామంతపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బంగారం, రజతం పతకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ మహ్మద్ కబీర్ మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా (క్రీడలలోను ఉత్సాహంగా పాల్గొన్నందుకు ప్రధానోపాధ్యాయులు అభి నందిరీ.క్రీడలు విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా ఎంతో ఉత్సాహాన్ని అందిస్తామని తెలియజేశారు. వైస్తుని పాఠశాలలో 1000 మందికి పైగా విద్యార్థులకు టైక్వాండోలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బంగారు పతకం, రజత పతాకాలను బహలకరించడం జరిగింది. యం.డి. అమాన్, యం. ప్రణిత్, యస్. రక్షిత్, సి. రెహానాఖాన్ పతకాలు సాధించగా సాయిధనుష్, షేక్ మస్తాన్, నూరుద్ధీన్, కె. కార్తికేయ ఔయిద్, ఇ బాదూర్ రెహమాన్ రజత పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రధానుసాధ్యాములు మహ్మద్ కబీర్ చేతుల మీదుగా పతకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా టైక్వాండో ముప్పరు ఇర్ఫాన్, ఉపాధ్యాయుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు .



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.



## ఆర్ కె లే ఔట్‌లో డ్రైనేజ్ సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో పరిశీలిస్తున్న బీజేపీ లికార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ఆర్ కె లేఔట్ లో డ్రైనేజ్ సమస్యలపై వాటర్ వర్క్స్ అధికారులతో మరియు ఆర్ కె లేఔట్ ప్రెసిడెంట్ హరికృష్ణ కలిసి పాదయాత్ర చేసిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి లి ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ కాలనీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.



## కాలనీలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జులై 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 31 జూలై 2025

## కాంగ్రెస్ టికెట్ మరోసారి ఆజారుద్దీన్‌కు ఇస్తే పార్టీకి నష్టమే

### కాంగ్రెస్ నేత, సిటీ గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్ రెడ్డి



జూబ్లీహిల్స్ 30 జులై (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాఖ్యల (నియోజకవర్గ స్థానికులకే ప్రాధాన్యత) నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటు పడిన వారు (ఆశావాహులు) టికెట్ రేసులోకి వస్తున్నారు. ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ నేత, సిటీ గ్రంథాలయ చైర్మన్ కె. ఉపేందర్ బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ మరోసారి ఆజారుద్దీన్ కు ఇస్తే పార్టీకి నష్టమే జరిగే అవకాశాలు ఎక్కువని ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం కమలాపురి కాలనీలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వందశాతం గెలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అజారుద్దీన్ కు అధిష్టానం టికెట్ కేటాయించిందని, కానీ ఆయన చేసిన స్వీయ తప్పిదాల వల్ల పార్టీ ఓడిపోయిందని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను పట్టించుకోకపోవడం, బూత్ కమిటీల నిర్వహణ లోపం. పోల్ మేనేజ్మెంట్ లేకపోవడం వల్లనే పార్టీ ఓడిందని, కానీ ఓడిన తర్వాత ప్రజల మధ్య అజారుద్దీన్ లేకపోవడం ప్రజల్లో పలు అనుమానాలు, వ్యతిరేకత ఏర్పడ్డాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని డివిజన్ లు, ప్రతికాలనీ, బస్తీలు, ప్రతి గడప తాను తిరిగానని, టీ–హోప్ ఎన్జీవోతో వేలాది మందికి సహాయం చేశామని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దలు చెప్పడం వల్ల పోటీకి దూరంగా ఉన్నానని, కానీ ఇప్పుడు పార్టీ తన అభ్యర్థిత్వాన్ని పరిశీలనలోకి తీసుకొని టికెట్ కేటాయించాలని కోరారు.



## నాచారం డివిజన్ లో 50 లక్షలతో అభివృద్ధి పనులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం, జూలై 30(వాయిస్ టుడే):నాచారం డివిజన్ లో 50 లక్షల రూపాయల వ్యయంలో పార్ట్ పని అయినా సావర్కర్ నగర్ లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఈరోజు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. రోడ్డు నిర్మాణం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. తొందరలోనే సావర్కర్ నగర్ లో ఉన్న ఇంకొక సమస్య అయినటువంటి మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలియజేసారు.

## రామాంతపూర్ శ్రీరామణాపురం స్టమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు

### ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

### కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ శ్రీరమణపురం లో హెచ్ పి గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ 98 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికె ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ శ్రీరామణాపురం లోని స్టమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామణపురం కాలనీ వాసులు పి రాగవేందర్,లుకాస్,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్,జి పాండు,బొల్లి రాజు,సాయిబాబా,పూస శ్రీనివాస్, ఎన్.వి పాఠక్,బి ఆనంద్ కుమార్,టి నవీన్ కుమార్,పి సుధాకర్,రాజేంద్ర ప్రసాద్,మహేష్,సంతోష్,శ్రీకాంత్ రెడ్డి,కిషోర్,ఎస్ సంతోష్ డేవిడ్ పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం



వాయిస్ టుడే న్యూస్, జూలై 30 మేడిపల్లి : మహిళా అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి బోడుప్పల్ లో జరిగింది. పోలీసువారి తెలిపిన వివరాలు ప్రకారం వేలంగి రావు తన భార్య శ్రావణి (26) గత ఒక నెల నుండి వారిద్దరూ బోడుప్పల్‌లోని దేవేందర్ నగర్ కాలనీలో ఉన్న అతని భార్య సోదరి ఎ.సుమలత ఇంట్లో నివసిస్తున్నారు. 28.07.2025న 7:50 గంటల నిమిషాలకు వేలంగి రావు రాత్రి తన డ్యూటీకి బయలుదేరి, తిరిగి 10:30 గంటల నిమిషాలకు వచ్చి భోజన నిమిత్తం అతని భార్య మరియు ఆమె సోదరి రాత్రి 01.30 గంటలకు నిద్రకు వెళ్లారు. ఎ.సుమలత అర్ధరాత్రి నిద్ర లేచిన సమయానికి ఇంట్లో తన సోదరి శ్రావణి కనబడలేదు. ఇట్టి విషయం పై రేలంగి రావు ఫిర్యాదు చేయగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి సిఐ. గోవింద రెడ్డి తెలిపారు.





## నాచారంలో యూకే సినీ ఫ్లెక్స్ థియేటర్ ను ప్రారంభించిన ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం జూలై 30(వాయిస్ టుడే):యూకే సినీ ఫ్లెక్స్ థియేటర్ ను నాచారంలోయూకే సినీ ఫ్లెక్స్ థియేటర్ ను ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాచారంలో యూకే సినీప్లెక్స్ థియేటర్ యజమాని ఉదయ్ కుమార్ దిల్ రాజును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలను థియేటర్ కు ఆహ్వానించారు. దిల్ రాజు చేతుల మీదుగా థియేటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదుకు కొత్త సినిమా ప్రపంచంలో యూకే సీనిప్లెక్స్ అత్యంత విలాసమైన అనుభవం వినోదానికి నూతన శకమని తెలిపారు. నగరం లో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళు ందన్నారు. నాచారం లో నూతనంగా ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ విలాసమెంతమైన నాలుగు స్క్రీన్ల మల్టీప్లెక్స్ దీంతోపాటు సినిమా ప్రేమికులకు ప్రీమియం ఆనందాన్ని అందించే విధంగా థియేటర్ సిద్ధంగా అని తెలిపారు.

## మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు



నాచారం జూలై 30(వాయిస్ టుడే): ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాస్వామ్య నిబంధనలను కాపాడే విలేకరులు, నా సహోద్యోగులు, పోలీస్ స్టేషన్ సిబ్బందికి, ఘట్కేసర్ మండల ప్రజలకు, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ)గా విధులు నిర్వహించిన 9 నెలల 20 రోజుల కాలంలో మీరు అందించిన సహకారం, సానుభూతి, మార్గనిర్దేశనం, ప్రోత్సాహం నాకు ఎంతోమంది తార్కాణంగా నిలిచాయి. మీ ఆదరణతో నేను నా బాధ్యతలను నిబద్ధతతో, న్యాయబద్ధంగా నిర్వర్తించగలిగాను.ఈ బాధ్యతాయుతమైన పదవిలో నేను నిబంధనలు, చట్టాలు, మరియు ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని కొన్ని సందర్భాల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవలసి వచ్చిన సంగతిని మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. నా విధి నిర్వహణలో చట్టాన్ని అనుసరించడమే నా ధ్యేయంగా ఉన్నా, కొన్ని సందర్భాల్లో ఎవరైనా బాధపడి ఉంటే, దయచేసి మన్నించగలరు. అవన్నీ కేవలం విధి నిర్వహణలో భాగంగా జరిగాయి కానీ, వ్యక్తిగతంగా ఏమీ కావు. మీ అందరి సహకారం వల్లనే నేను ఈ పదవిని గౌరవంగా, గౌరవనీయంగా పూర్తి చేయగలిగాను. మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా మీ ప్రేమ, మద్దతు అలాగే కొనసాగాలని ఆశిస్తున్నాను.



## బోనాల పండుగకు మంత్రులకు ఆహ్వానం

### ఆహ్వానించిన – తోటకూర వజ్రేష్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, జూలై 30 బోడుప్పల్ : బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 3వ తేదీనా బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, మరియు కొండా సురేఖ ని వారి నివాసంలో కలిసి బోనాల పండుగకు రావలసిందిగా ఆహ్వానించిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.





## పేదల వైద్య సేవలకు సహకారం

### 6.80 లక్షల ఎల్.ఓ.సీ పత్రాల అందజేత: పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూలై 30 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తుకారం గేట్ కు చెందిన మక్కల లక్ష్మన్, లాలాపేట కు చెందిన షేఖ్ బషీర్, సితాఫలమండీ కి చెందిన మానేపల్లి సిద్దార్థ్ , ఉమ్మడి కమల లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6.80 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో బుధవారం అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. లక్ష్మణకు రూ.2 లక్షలు, షేఖ్ బషీర్ కు రూ.2.50 లక్షలు, సిద్దర్ద్ కు రూ.30 వేలు, కమలకు రూ.2 లక్షల మేరకు ఎల్.ఓ.సి. పత్రాలను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్. నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## నాచారంలో దిల్ రాజు సందడి



సికింద్రాబాద్, జులై 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు నాచారంలో సందడి చేశారు. యూకే సినీ ఫ్లెక్స్ థియేటర్ యజమాని ఉదయ్ కుమార్, దిల్ రాజును నూతనంగా నిర్మించిన థియేటర్‌కు ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా థియేటర్ ను ప్రారంభోత్సవం చేయించారు. దిల్ రాజుతో పాటుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సాయి జన్ శేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదుకు కొత్త సినిమా ప్రపంచంలో యూకే సీనిప్లెక్స్ అత్యంత విలాసమైన అనుభవం వినోదానికి నూతన శికరమని తెలిపారు. నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళ్తుంది నాచారంలో నూతనంగా ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ విలాసమెంతమైన నాలుగు స్క్రీన్ల మల్టీప్లెక్స్ దీంతోపాటు సినిమా ప్రేమికులకు కుటుంబాలకు ప్రీమియం అమ్మవారు అందించే విధంగా థియేటర్ సిద్ధంగా అని తెలిపారు.

# కమిషనర్ సాబ్.. జర దేకోనా..!

**అక్రమ నిర్మాణాలకు పెట్టింది పేరు ఫిర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్.**

**రాజకీయ నాయకుల అండతో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు.**

**కార్పొరేషన్ లో అక్రమ షెడ్లకు అనుమతులు అక్కర్లేదా..?**

**పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ షెడ్లు పట్టించుకోని అధికారులు.**

**అక్రమ కట్టడాలకే మా... అండ అన్నట్టుగా టౌన్ ప్లానింగ్ విభాగం.**

**ఎన్నిసార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం.**

**ఇంక మాజీలదే పెత్తనంగా కొనసాగుతున్న కార్పొరేషన్.**

**ఇకనైనా చర్యలు తీసుకుంటారా లేదా.. మున్సిపల్ కమిషనర్ సాబ్..?**




వాయిస్ టుడే న్యూస్, జులై 30 మేడిపల్లి : మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ 5వ డివిజన్ పరిధిలో ని ప్రధాన రహదారి అనుకోని హెూక్ మైండ్ ప్లే స్కూల్ బిల్డింగ్ పై భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు. అటువైపు కన్నెత్తి కూడా చూడని మున్సిపల్ కమిషనర్..? పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొడుతు దండుకుంటున్న అక్రమార్కులు, అక్రమార్కుల చెర నుండి కార్పొరేషన్ కు విముక్తి ఎప్పుడ అని ఎదురు చూస్తున్నా స్థానికులు, ప్రజలు ఇంకా మాజీల పెత్తనమే కొనసాగుతుందని స్థానికుల వినికిడి వారికి సహకరిస్తుంది టౌన్ ప్లానింగ్ అధికారుల లేక..? రాజకీయ నాయకుల..? ప్రశ్నార్థకంగా మారింది. వీటిని కట్టడి చేయవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు, కాసులకు కక్కుర్తిపడి చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల షెడ్లపై ఎన్నిసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమని, కార్పొరేషన్ కి ఆదాయాన్ని పెంచే దిశగా కమిషనర్ సాబ్ దృష్టి సారించాలని చర్యలు తీసుకోలేనియెడల కార్పొరేషన్ అక్రమాలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని స్థానిక కాలనీవాసులు అంటున్నారు. కార్పొరేషన్ బాగోగుల గురించి అక్రమ దారులు, ఆదాయానికి గండి కొట్టకుండా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచే విధంగా ఇకనైనా అక్రమ షెడ్లపై కమిషనర్ సాబ్ చర్యలు తీసుకుంటారా లేదా..? వేచి చూడాలి.

# పార్క్‌ను కాపాడిన హైడ్రా



హైదరాబాద్, జూలై 30, (వాయిస్ టుడే ): తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా వ్యవస్థకు విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ మూసాపేటలో ఆక్రమణకు గురైన 2 వేల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యాసిన్ అనే వ్యక్తి టెంట్ సామాన్ల దుకాణం పేరుతో పార్కు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారం చేస్తుండగా, ఫిర్యాదుల మేరకు హైడ్రా స్పందించి ఆక్రమణలను తొలగించింది. స్థానికులు పార్కును అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా పని తీరుపై ఎక్కడ చూసినా ప్రశంసల వర్షం కురుస్తోంది. హైడ్రా వచ్చిన తర్వత.. తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారు.. ఆక్రమణలకు పాల్పడుతున్న వారు భయంతో ఒణికిపోతున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడం ఆలస్యం.. వెంటనే రంగంలోకి దిగి.. ఫిర్యాదు అందిన ప్రాంతానికి వెళ్లి పరిశీలిస్తోంది. అక్రమాలకు పాల్పడు తున్నట్లు నిర్ధారణ అయితే చాలు.. వెంటనే వారి భరతం పడుతోంది. ప్రభుత్వ స్థలాలు, ఆస్తుల పరిరక్షణతో పాటుగా నగరంలోని చెరువుల పరిరక్షణ బాధ్యత కూడా హైడ్రా మీదనే ఉంది. ఈక్రమంలో తాజాగా హైడ్రా మూసాపేటలో 2 వేల గజాల పార్కు స్థలాన్ని అక్రమార్కుల చెర నుంచి కాపాడి.. అందరి ప్రశంసలు పొందుతుంది. ఆ వివరాలు..అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తోన్న హైడ్రా.. తాజాగా మంగళవారం నాడు.. హైదరాబాద్‌లోని మూసాపేట, ఆంజనేయనగర్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించింది. యాసిన్ అనే వ్యక్తి పార్కు స్థలంపై కన్ను వేసి దాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేయసాగాడు. ఈక్రమంలో యాసిన్ రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం నిర్వహించసాగాడు. ఇక దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగించేవాడు. దీని గురించి గతంలో జీహెచ్ఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసిన లాభం లేకపోయింది. ఈక్రమంలో హైడ్రా వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత.. పార్కు స్థలం ఆక్రమణ గురించి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా బృందం.. ఘటనా స్థలాన్ని పరిశీలించించింది. హుడా లేఔట్ ప్రకారం రెండు వేల గజాలను పార్కు కోసం కేటాయించిన స్థలంగా హైడ్రా అధికారులు నిర్ధారించారు. కబ్జా చేసి నిర్మించిన టెంట్ హౌజ్‌ను హైడ్రా అధికారులు మంగళవారం నాడు కూల్చి వేశారు.గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ.50 లక్షలు విడుదల చేసింది జీహెచ్ఎంసీ. ఈ మొత్తంతో పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన వారిని కబ్జాదారులు అడ్డుకున్నారు. ఈక్రమంలో స్థానికులు ఇటీవల పార్కు కబ్జా గురించి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా దీని మీద విచారణ చేసి కబ్జాలు తొలగించింది. ఇనుప తీగతో ఫెన్సింగ్ వేసింది. ఈక్రమంలో లే ఔట్ ప్రకారం పార్కును అభివృద్ధి చేయాలంటూ స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.





## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



వాయిస్ టుడే, హనుమకొండ: భూభారతి దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహశీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్.ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కార్పొరేటర్
### ఎమ్మెల్యే నాయినికి కృతజ్ఞతలు



కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 63వ డివిజన్ తిలక్ నగర్ లో జరగుతున్న అభివృద్ధి కార్యక్రమాలల్లో భాగంగా సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలీ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ 63వ డివిజన్ లో ఉన్న అన్ని వీధుల్లో సిసి రోడ్లు, మంచినీటి పైప్ కనెక్షన్లు మరియు కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడి వరకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు 2కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పోగుల రాకేష్, ఇంద్ర, రవీందర్ దాస్, అక్షయ్, ఆసిఫ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గోపి పాల్గొన్నారు.

# సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి..**

**పార్టీ బలోపేతం తో పాటు ప్రజా, రైతు, కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం..**

**విజయవంతంగా ముగిసిన సిపిఐ జిల్లా 4వ మహాసభలు..**

**జిల్లాలోని ప్రధాన సమస్యల పైన 15 తీర్మాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన జిల్లా మహాసభ..**

**విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రానున్న రోజుల్లో సిపిఐ పార్టీని యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణ పరంగా బలోపేతం చేసి, మహాసభలో చేసిన 15 తీర్మానాలపై భవిష్యత్తులో పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని,స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోజున భువనగిరి పట్టణంలోని రాఘవేంద్ర బ్యాంకెట్ హాలో నిర్వహించిన వేలేఖరుల సమావేశం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ

వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిన్న 29 జూలై 2025 నాడు జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో ముఖ్యఅతిధులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద శ్రీరాములు హాజరైనారని రాష్ట్ర నాయకత్వం సమీక్షంలో 17 మంది కార్యవర్గ సభ్యులుగా మరియు 45 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అందులో సిపిఐ జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, చిగుర్ల లింగం, కురిమిద్ద శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగిందని ఈ మహాసభల్లో జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించి 15 తీర్మానాలు చేశామని, తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని రాష్ట్ర నాయకత్వం ప్రకటించారని యానాల దామోదర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, ఉప్పల శాంతి కుమార్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి
### తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ

సికింద్రాబాద్, జూలై 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రైవేట్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ మాదిగడిమాండ్ చేశారు. బుధవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ , తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం సుమన్ మాదిగ మాట్లాడుతూ.. పేద విద్యార్థులు ఎన్నో అవమానాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు,దేశ భవిష్యత్ తరాలకు చదువు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ,డిగ్రీ, పారామెడికల్, ఒకేషనల్ కోర్స్, పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, ఓ బి సివిద్యార్థులందరికీ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించాలి
### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- స్పెషల్ ఇన్షుయెన్సీ రివిజన్ (ఎస్ ఐ.ఆర్)లో బాగంగా సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు వెరిఫికేషన్ చేయాలని సమ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి హైదరాబాద్ నుండి తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ..భువనగిరి నియోజకవర్గం 94 , ఆలేరు నియోజకవర్గం 97 కు సంబంధించిన ఓటర్ల జాబితాను ఇంటింటికి తిరిగి వెరిఫికేషన్ చేయాలన్నారు. ప్రతి ఓటరు కు వ్యక్తిగత ప్రింటెడ్ ఫారం ఉంటుందన్నారు. ఆ ఫారం లో సంబంధిత ఓటరు వివరాలు సరైనవిగా ఉన్నాయో లేవో చూడాలన్నారు. తదుపరి క్లెయిమ్స్ , అబ్జెక్షన్స్ (సవరణ, తొలగింపు, బదిలీ, ఫోటో మార్పిడి, మరణించిన వారిని తొలగించుట ) తదితర సవరణలను త్వరగా పరిశీలించి ఫైనల్ ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుందని తెలిపారు. నిస్పక్షపాతంగా,బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎలెక్టరు రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్,ఎలక్షన్ సూపరింటెండెంట్ కృష్ణ, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీలకు సంబంధించిన వారిని ప్రతి పోలింగ్ కేంద్రమునకు బూత్ స్థాయి ఎజెంట్లను నియమించాలి
### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వివిధ పార్టీలకు సంబంధించిన వారిని ప్రతి పోలింగ్ కేంద్రమునకు బూత్ స్థాయి ఎజెంట్లను నియమించాలని వారి యొక్క వివరాలను సమర్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటర్ల జాబితా కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సూచనలను, అభిప్రాయాలను స్వీకరించడం జరిగింది.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 257 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, అందులో పురుషులు 1,09,820 మంది, మహిళలు 1,12,830 , ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, అందులో పురుషులు 1,18,297 , స్త్రీలు 1,19,931 , ఇతరులు 20 చొప్పున ఉన్నారని, మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నారన్నారు. తుది ఓటర్ల జాబితా అనంతరం1.1.2025 నుండి 30.7.2025 వరకు 15,689 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో 9,106 ఆమోదించడం జరిగిందన్నారు. 5,397 దరఖాస్తులు తిరస్కరించడం జరిగింది.1186 దరఖాస్తులు విచారణలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహ పున ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ

రామడుగు,జూలై 30(వాయిస్ టుడే): రామడుగు మండలం వెలిచాల అనుబంధ గ్రామం గుడ్డెలుగులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నీలకంఠస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరయ్యారు.అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణంలో మొక్కలు నాటారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 31 జూలై 2025




# శ్రీనలంద పాఠశాలలో ఘనంగా వన మహోత్సవ వేడుకలు

తొర్రూరు, జులై 30 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలోని స్థానిక బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా వన మహోత్సవ వేడుకలు నిర్వహించారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ అనే థీమ్ ను విజయవంతంగా జరుపుకున్నామని, ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని, చెట్లను పెంచడం వలన వాతావరణంలో సమతుల్యం నెలకొని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ తెలిపారు. అకాడమిక్ డీన్ డి యాకన్న మాట్లాడుతూ పచ్చదనం,పరిశుభ్రతను పెంచడం వలన పర్యావరణం పరిరక్షించబడి అందులో నివసించే జీవకోటి ఆనందమయ జీవనాన్ని గడుపుతాయని సూచించారు. విద్యార్థులు ర్యాలీ, మానవహారంలో చురుకుగా పాల్గొని చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్ ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ డి యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇన్చార్జిలు మురళి మరియు విజయభాస్కర్, పిఈటిలు నవీన్, శ్వేత, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నేషనల్ క్రీడల్లో సత్తా చాటిన మైనారిటీ విద్యార్థులు

తొర్రూరు, జులై 30 వాయిస్ టుడే : జాతీయ స్థాయి క్రీడల్లో స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. తాజాగా ఢిల్లీ, మధ్యప్రదేశ్, నల్గొండ ప్రాంతాల్లో జాతీయస్థాయి హాకీ, షూటింగ్ బాల్, గాట్క క్రీడలు నిర్వహించారు. అండర్ – 17 విభాగంలో పాఠశాలకు చెందిన బి నందిని–హాకీ, ఎం. నందిని, డి. అక్షయ, బి. దీక్ష – షూటింగ్ బాల్, జి. పల్లవి ఎండి. సమ్రీన్–గాట్క జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. తాజాగా హైదరాబాదులోని జింఖానా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో మైనారిటీ గురుకులాల ఉపాధ్యక్షులు మహ్మద్ పహీముద్దీన్ ఖురేషి, సెక్రెటరీ షఫీ ఉల్లాలు పాఠశాల విద్యార్థులను సత్కరించారు.

బుధవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... జాతీయ స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొనేలా శిక్షణ అందించిన కళాశాల పిడి ఉమ, పాఠశాల పిఈటి కళ్యాణిలను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు నజియా తహసీన్, నుస్రత్ కౌసర్, సునీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివాలయ నూతనశిఖర ప్రతిష్ట మహోత్సవం



తొర్రూరు, జులై 30 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలో కంటాయపాలెం రోడ్డుకు ఉన్న ఓంకారేశ్వర నిలయ ప్రాంగణం (పాటి మీద) ఎన్నో ఏళ్లుగా నెలకొని ఉన్న శ్రీ పార్వతి రామలింగే శ్వర స్వామి శివాలయం నూతన శిఖర ప్రతిష్ట మహోత్సవము ను భక్తుల దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు శివ తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు బుధవారం రోజున ఉదయం 8 గం.లకు వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్న భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆగమ సామ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు నేతృత్వంలో ఈ ప్రతిష్ట మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనము , మాతృక పుజానాం , నవగ్రహ ఆరాధన మహా మృత్యుంజయ హవనం , రుద్ర హెూమము, అఘోర హెూమము, శాంతిహెూమము ,మహా పూర్ణాహుతి, శిఖరాభిషేకము, ఆశీర్వచనము, తదితర పూజా కార్యక్రమాలు ప్రసాద వితరణ జరుగుతాయని చెప్పారు.అనంతరం మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు పత్తి సమ్మయ్య, పత్తి చిలకమ్మ , శివ తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహాదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.



## రంగశాయిపేటలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

### – హాజరైన స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ

వరంగల్ ( వాయిస్ టుడే) జూలై 30 :వరంగల్ తూర్పు నగరం లోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో బుధవారం శాలివాహన (కుమ్మరి), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి శాలివాహన మహిళ పూజారులు శ్రావణ మాసంలో ఊరిలో ఇంటింటికి తిరిగి భక్తులు సమర్పించిన బియ్యము, నూనె, చక్కెర, చింత పండు వంటి పదార్థాలతో భక్తి శ్రద్ధలతో నైవేద్యం(సల్లు పారం) తయారుచేసి పోచమ్మ కు సమర్పించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. మధ్యాహ్నం శాలివాహనులు డప్పు చప్పుళ్లతో డీజే పాటలతో బోనాలు నెత్తిన పెట్టుకొని, యాట పోతులతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించారు. ఇట్టి బోనాల ఉత్సవానికి స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ హాజరై అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు పోచమ్మ గుడి నూతన భవనం నిర్మాణం కొరకు సహకరించాలని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలివాహన (కుమ్మర), వడ్రంగి మరియు కమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాస బోనాలకు అంకురార్పణం

### అమ్మవారికి మొదటి బోనంగా కుమ్మరి కులస్తుల బోనం నివేదన

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 30 : శ్రావణమాసం సందర్భంగా వరంగల్ నగర పరిధిలోని 40 డివిజన్లో శ్రావణమాసంలో అమ్మవారికి మొదటి బోణంగా కుమ్మరి కులస్తులు నివేదించడం ఆనవాయితీ . ఇందులో భాగంగా బుధవారం 40వ డివిజన్ పరిధిలోని కుమ్మరీ కులస్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రావణమాసంలో రెండో వారం నుండి ఇతర కులస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరి బిక్షపతి ఆవునురి రాము ఆవునూరి రామ్మూర్తి గౌర అధ్యక్షుడు ఆవునూరి నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఆవు నూరి ఐలేష్ అవునూరి రామన్న కందికొండ కుమార్ ఆవునురి భాస్కర్ ఆవునూరి రాము చెల్ పూరి రమేష్ కట్కూరి రాజేష్ ఆవునురి చిన్నరాజు అవును యాదగిరి శివసత్తుల తో పాటు స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి బత్తిని అఖిల్ బత్తిని వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్

### కమ్యూనిజం ప్రపంచ వ్యాప్త సిద్దాంతం.. అంతం చేయలేరు

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

### వరంగల్ లో సీపీఐ ద్వితీయ జిల్లా మహాసభలు ప్రారంభం




వరంగల్ ( వాయిస్ టుడే ) కార్పొరేట్ వర్గాలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సీపీఐ ద్వితీయ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా స్థానిక అబ్నూస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ పాలనలో అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ప్రజాస్వామ్యం గొంతునొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. గడిచిన 11 ఏళ్లుగా ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ముందుకు సాగుతున్నారని విమర్శించారు.ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని,వేల కోట్ల రూపాయలను బ్యాంకులకు ఎగ్గొట్టిన వారు బీజేపీతో అంటగాగుకున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కతూ రచయితలను, కవులను, కళాకారులను, విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను మంటగలుపుతున్నారని, నిరుద్యోగం, ఆకలి, దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య, వైద్యం అందక ప్రజలు ఆందోళన కు గురవుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం ఆదివాసీలను హత్య చేస్తున్నదని, కమ్యూనిస్టులను అంతం చేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు.మావోయిస్టులపై చేపట్టిన మారణకాండను నిలిపివేయాలని సీపీఐ మొదటి నుండి పోరాడుతున్న దని అన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయలేరని, కమ్యూనిజం ప్రపంచ వ్యాప్త సిద్దాంతం అని చెప్పారు. కమ్యూనిస్టులు అన్ని దేశాలలో ఉన్నారన్న విషయం రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు గుర్తెరగాలని, అసలు కమ్యూనిస్టులకు బద్ధ శత్రువే బీజేపీ అని అన్నారు. పేదలు,దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని, వామపక్షాల దారులు వేరైనా గమ్యం ఒకటేనని, రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు వామపక్ష ప్రగతిశీల శక్తులు కలిసి ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని చెప్పారు. రానున్న రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.

### జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కండి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వరంగల్ అబ్నూస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలం అయిందని చెప్పారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ రాలేదని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి కాలేదని చెప్పారు. వరంగల్ జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసిన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### వరంగల్ నగరంలో సీపీఐ భారీ ప్రదర్శన

సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా వరంగల్ నగరంలో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. శివ నగర్ లోని సీపీఐ కార్యాలయం తమ్మెర భవన్ నుండి వరంగల్ చౌరస్తా మీదుగా పోచమ్మ మైదాన్ వరకు ప్రదర్శన కొనసాగింది. ఈ ప్రదర్శన,అనంతరం జరిగిన సభలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు టి. వెంకట్రాములు, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి,పల్లె నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, సంగి ఎలేందర్, గుండె బద్రి, ఆరెల్లి రవి, కె. చెన్నకేశవులు, జి. మునీశ్వర్, దామెర క్రిష్ణ, వి. శంకరయ్య, ఎండి. ఖాసీం, కుమారస్వామి, ఎండి. ఖాసీం, రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## బోనాల పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఆగస్టు 6న తొర్రూరులో బోనాల పండుగ

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, జులై 30 వాయిస్ టుడే : తొర్రూరు మున్సిపాలిటీలో జరుపుకునే బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రధాన అర్చకుడు ఓలేటి యాదగిరాచార్యులుతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆగస్టు 6న జరుపుకునేందుకు నిర్ణయించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ నిదర్శమని అన్నారు. శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్దలతో బోనాల పండుగ జరుపుకుంటారని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు పొందాలని,ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానికులు సహకరించాలని కోరారు.ముత్యాలమ్మ ఆలయాల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,ధరావత్ రాజేష్ నాయక్,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, ధరావత్ సోమన్న, నర్కూటి గజానంద్, పంజాల ఉపేందర్, దొంగరి శంకర్,మనోహర్, హేమంత్ నాయక్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేట దర్గా ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**ఆగస్టు 21,22,23 తేదీలలో దర్గా ఉత్సవాలు**

**సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించిన ఎమ్మెల్యేలు, దర్గా పీఠాధిపతి**

కాజీపేట, వాయిస్ టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు మరియు కాజీపేట సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసుర్ పాషాతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వచ్చేనెల ఆగస్టు 21, 22, 23 తేదీలలో జరగనున్న కాజీపేట సయ్యద్ షా అఫ్జల్ బియాబాని ఉర్సు దర్గా ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లను ఆహ్వానించారు. సీఎం ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే.ఆర్ నాగరాజు, కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుసూర్ పాషా ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**పరకాల పట్టణంలో ఇండ్ల నిర్మాణాల పరిశీలన, అధికారులతో సమావేశం**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరకాల మున్సిపల్ కమీషనర్ సుష్మ తో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పురోగతి గురించి, పనులు పూర్తి చేయడంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుష్మ, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగే విధంగా, బిల్లుల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి భూభారతి దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలి

**పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

చొప్పదండి, జూలై 30(వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఒకే ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీతో పాటు తరగతి గదులు కలియ తిరుగుతూ పరిసరాలు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. పాఠశాలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను,ఇతర వసువులను వెంటనే డీఈఓ కార్యాలయానికి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు.ఆవరణలోని ఓ గదిలో వృథాగా పలు పరికరాలు, వస్తువులు ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిసరాలు శుభ్రం చేయించి నీటి కనెక్షన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పాఠశాలతో పాటు ఆవరణలో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.రేషనలైజేషన్ ప్రక్రియ పాటించాలన్నారు. మండలంలోని పాఠశాలలను పర్యవేక్షించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ మోహన్ ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.అనంతరం అక్కడే జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ భాష ఉపాధ్యాయుల సమావేశం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలనిసూచించారు.

విద్యార్థులు ఇంగ్లిష్,హిందీ భాషల్లో నైపుణ్యాలు నేర్చుకునేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహన్, తహసీల్దార్ నవీన్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**అర్హులందరికీ కార్డులు అందిస్తాం**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేస్తాం**

**ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం**



చొప్పదండి, జూలై 30(వాయిస్ టుడే): రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. చొప్పదండిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలసి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునేందుకు రేషన్ కార్డు కీలకమన్నారు.జిల్లావ్యాప్తంగా 78 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు, చొప్పదండి నియోజకవర్గం నాలుగు వేల కార్డులను అందిస్తున్నామని ఉన్నారు.రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు.ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత18 నెలల కాలంలో 60,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు10 లక్షల బీమా చేస్తుందన్నారు.త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాబోతుందని, గంగాధరలో డిగ్రీ కాలేజ్,రామడుగులో అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.వచ్చే పంట కల్లా గ్రావిటీ కాల్వల పనులు పూర్తి చేసి నియోజకవర్గాన్ని కోనసీమ మాదిరి తీర్చిదిద్దుతామన్నారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. కార్యాలయానికే పరిమితం కాకుండా నిరంతరం స్కూళ్లు,హాస్టళ్ళు, అంగన్వాడి కేంద్రాలను సందర్శిస్తూ విద్యార్థులకు ఇబ్బంది రాకుండా చూస్తున్నందుకు కలెక్టర్ ను అభినందించారు.అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు,పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించండి

**కలెక్టర్ పమేలా సత్పతి**



కొత్తపల్లి, జూలై 30(వాయిస్ టుడే): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు, అందుతున్న సేవలను తెలుసుకున్నారు.చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఎన్ సీడీ రిపోర్టు,ఆబా,ఆరోగ్య మేళా కింద జరిగిన పరీక్షల వివరాలను తెలుసుకున్నారు.ఐపీ వార్డుకు వెళ్లి రోగుల పరిస్థితి ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్,లేబర్ రూమ్ కు వెళ్ళి సౌకర్యాలు పరిశీలించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ,అధికారులు సనా,నాజియ పాల్గొన్నారు.



## హలో బిసి చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్, జూలై 30(వాయిస్ టుడే): బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ముకరంపురలోని మహాత్మజ్యోతి బాపూలే మైదానంలో హలో బిసి చలో గోవా పోస్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిద్దాం అని బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ ఆగస్టు 7న జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బిపి మండల్ డే ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని,ఈసారి ఆయన జయంతిని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవా యూనివర్సిటీ దగ్గర సాంటాక్రోచ్ గోవాలో అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు.ఓబిసి మహాసభ విజయవంతం చేయాలని 42 శాతం అసెంబ్లీలో ఆమోదప్పపొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లతో జాతీయ ఓబీసీ మహాసభలో అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా బీసీల జెండా ఢిల్లీ కోటపై ఎగరవేయాలని డిమాండ్లతో ప్రధానికి వినతి పత్రం సమర్పించి రాష్ట్రపతితో ఆమోదించేల చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ , బియ్యని తిరుపతి బోయిని ప్రశాంత్, జ్యోతి,శ్రావణి,తిరుమల,రాజ్ కుమార్,గుమ్మడి శ్రీనివాస్, కుసుంబ ఆదర్శ్, చింటూ, దుప్పటపల్లి మురళి, బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకుల రక్తదానం



కరీంనగర్,జూలై30(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండెకు ఆపరేషన్ నిమిత్తం ముగ్గురు యువకులు రక్తదానంతో ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపికృష్ణ తెలిపారు. హైదరాబాద్ లోని కేర్ ఆసుపత్రిలో గుండెకు ఆపరేషన్ నిమిత్తం చికిత్స పొందుతున్న బెల్లంపల్లి జిల్లా కేంద్రానికి చెందిన వ్యక్తికి ఆపదలో మూడు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ఆసరాఫౌండేషన్ సభ్యులు పి. సంతోష్ కుమార్,ఎన్. శ్రీనివాస్, మరియు ఎం.రాజేష్ లు రక్తదానంతో ఆదుకున్నారు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతలుగా నిలిచిన సంస్థ సభ్యులను ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు మరియు ఎన్.ఎస్.ఎస్. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపి కృష్ణ,సభ్యులు ఏ. మహేందర్, డాక్టర్ పి.తిరుపతి,జి.తిరుపతి, ఎం.రవి చందర్,ఎస్.నిఖిల్ అభినందించారు.

## తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

రామడుగు,జూలై 30(వాయిస్ టుడే): రామడుగు మండల కేంద్రంలో వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద గుంత ప్రజలకు ప్రమాదకరంగా మారింది.వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు పెద్ద ఎత్తున ఈ రోడ్డుపై పారుతుండటంతో ప్రమాదాలను నివారించేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, స్థానికుల విజ్ఞప్తితో స్పందించిన నాయకులు వర్షాల మధ్యలోనే చర్యలు ప్రారంభించారు.గుంతలలో మొరం పోసి లెవెలింగ్ చేయడం ద్వారా ప్రయాణికుల కోసం తాత్కాలికంగా రక్షణ కల్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్,రామడుగు ఎస్ఐ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,రామడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సీనియర్ నాయకులు జెట్టిపల్లి వీరయ్య,మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్,పోలీస్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## జడ్చర్ల బైపాస్‌కు నిధులు ఇవ్వాలి

**రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ డీకే. అరుణ వినతి**

(వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా )జులై 30: జడ్చర్ల బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నీ కలిసిన మహబూబ్ నగర్ ఎంపీ డీ.కే. అరుణ మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, అరుణ మ్మ తో కలిసి జడ్చర్ల బై పాస్ రోడ్డు నిధులు కేటాయింపు కమంత్రికి వివరించిన బుధవారం రవాణా శాఖా మంత్రి వినతి పత్రం సమర్పించారు ఆయన సానుకూలంగా స్పందించి జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డీపీఆర్ ను స్టడీ చేసి బడ్జెట్ లో దీనికి నిధులు కేటాయిస్తామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి హామీ ఇచ్చారు

# అభివృద్ధికి సరైన నిర్వచనం 'సబ్బని'!

- సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసే ఆలోచన
- బాధ్యతయుతమైన నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న వెంకట్!
- ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ప్రముఖ సామాజికవేత్త



జమ్మికుంట జూలై 30 (వాయిస్ టుడే): ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ బాధ్యతాయుతమైన నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని ఆయన అనుచరులు, ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆయన అలా ప్రశ్నిస్తే చాలు.. నాయకత్వం కదులుతోందని పేర్కొంటున్నారు. వెంకట్ ఇటీవల ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హుజూరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు పలు విషయాలపైన అలా ప్రశ్నించారో లేదో హుటాహుటిన, పోటాపోటీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగడంతో జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సబ్బని వెంకట్ ప్రశ్నిస్తేనే హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో నాయకత్వం కదిలిందనే అభిప్రాయాలు పలుచోట్ల వ్యక్తమవుతున్నాయి.

### నియోజక వర్గ డెవలప్‌మెంట్‌పై చర్చకు ప్రతిపాదన

సదరు ఇంటర్వ్యూలో సబ్బని వెంకట్ .. హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్‌పై ప్రశ్నించగానే, సెగ్మెంట్ పరిధిలో అయితే రాజకీయ అలజడి నెలకొంది. హుజూరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారిందని సబ్బని వెంకట్ చేసిన కామెంట్స్ నిజమేననే డిస్కషన్ ప్రజల్లో జరుగుతున్నట్టు తెలుస్తున్నది. హుజూరాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కాగా, పార్లమెంటు సెగ్మెంట్ ఎంపీ బీజేపీ అని, అధికార పార్టీ నేత ఇన్‌చార్జిగా ఉన్నారని, ప్రజల సమస్యలు పట్టించుకునే విషయమై నాయకత్వం వ్యవహరిస్తున్న తీరును కండ్లకు కట్టినట్టుగా వెంకట్ వివరించారు. నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీతో పాటు ఇండస్ట్రీల ఏర్పాటు గురించి, జాబ్ మేళా వంటి విషయాలన్నింటిపైన సబ్బని వెంకట్ లేవనెత్తిన అంశాలపై చర్చ అయితే జరుగుతున్నది. హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు బలంగా పడాలని కాంక్షించే వ్యక్తిగా సబ్బని వెంకట్ ముందు వరుసలో ఉన్నారు.హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వాస్పత్రులలో కార్డియాలజిస్టు(గుండె వైద్య నిపుణుడు) ఉండాల్సిన అవసరాన్ని వెంకట్ వివరించారు.

### సీఎం, డిప్యూటీ సీఎంను కలిసే ఆలోచనలో సబ్బని

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారానికి, అభివృద్ధి విషయమై త్వరలోనే సీఎం, డిప్యూటీ సీఎంను కలిసి పరిస్థితిని వివరించే ఆలోచన ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ చేస్తున్నట్టు తెలుస్తుంది. హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వైద్యుల కొరతపై ప్రజాసంఘాలతో కలిసి కలెక్టర్, వైద్య శాఖ మంత్రిని మరొమారు కలిసే ఆలోచన సైతం చేస్తున్నట్టు సమాచారం. అభివృద్ధి పై సమగ్ర చర్చ జరగాలని వెంకట్ సబ్బని చేసిన ప్రతిపాదనను పార్టీలకతీతంగా యువతీయువకులు ఆహ్వానిస్తున్నారు. ప్రజలకు మంచి చేసే వారి పై కుట్రలు, కుతంత్రాలు మాని హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ఆలోచన పెట్టాలని సబ్బని అనుచరులు, ప్రజాస్వామికవాదులు హితవు పలుకుతున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల ఎన్నికలలో పరోక్షంగా మద్దతు విషయంపై సబ్బని వెంకట్ ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. చూడాలి మరి.. మొత్తంగా లోకల్ పోల్స్ ముంగిట ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ ఇంటర్వ్యూలో సంధించిన ప్రశ్నలు, ఆయన వాదనలు రాజకీయ వర్గాలతో పాటు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో సబ్బని వెంకట్ చేస్తున్న వాదనలతో తాము ఏకీభవిస్తున్నట్టుగా పలువురు పేర్కొంటున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట: ప్రణవ్

- హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన ప్రణవ్. వైద్య సదుపాయాలపై ఆరా.. ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

హుజురాబాద్ జూలై 30 (వాయిస్ టుడే): హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు. గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, రైతాంగ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి

ఇల్లందకుంట జూలై 30 (వాయిస్ టుడే): బుధవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండలం మహాసభ తిప్పరపోయిన శ్రీకాంత్, అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగినది. ఈ మహాసభను ఉద్దేశించి వర్ణ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రలోని బిజెపి ప్రభుత్వం నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని. సి2 ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణాలు రద్దు చేయాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, ఇండో అమెరికన్ ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్లు తిరస్కరించాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు, రోజువారీ కూలీ రూ.600కు పెంచాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ,నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీని వెంటనే రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కేటాయించి, కొనుగోలు చేయాలన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, జవాజి అనిల్, వోజ్యోతుల రవి, నల్లగొండ రమేష్, కౌశిక్, వెంకటేశ్వర్లు, సురేష్, కుమార్, ప్రశాంత్, ఎల్లయ్య, శ్రీకాంత్, తిరుపతి, మల్లయ్య, రైతులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంఅల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న టి అనుష మెట్ పల్లి లో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఈ వచ్చే నెల ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, పి. డి.కృష్ణ ప్రసాద్ తెలిపారు,

## విద్యార్థులకు వ్యవసాయ ఫామింగ్ ట్రిప్



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-30 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాల విద్యార్థులను వ్యవసాయం ఫామింగ్ ట్రిప్ కు తీసుకొని తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన,రైతుల వడ్లు గింజలు ఎలా పండిస్తున్నారు తెలియడానికి అలాగే రైతుల కష్టం అవగాహన కలగాలని పాఠశాల విద్యార్థులను ఫామింగ్ ట్రిప్ తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల డైరెక్టర్ ఉమ, సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ కె ఇక్బాల్, అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం



వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు - రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

### ఎల్లారెడ్డిపేట తహశిల్దార్ కార్యాలయానికి తరలింపు..

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్న ఇసుక రవాణాపై రెవెన్యూ శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించారు. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రెండు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇసుక రవాణా చేయడానికి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అధికారులు ఇచ్చిన గడువు సమయం దాటి కూడా ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తున్నాయి. ఇది గమనించిన ఆర్ఐ శ్రవణ్ కుమార్, వెంటనే స్పందించి పట్టుబడిన రెండు ట్రాక్టర్లను తహశిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై సంబంధిత డ్రైవర్ల వివరాలు సేకరించి, మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తరహా అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ శాఖ హెచ్చరించింది.

## క్యాన్సర్ వ్యాధి వచ్చిందని మహిళ ఆత్మహత్య



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామానికి చెందిన చెందిన పిల్లి మానస(38) ఇటీవల అనారోగ్యానికి గురైంది. పలు ఆస్పత్రుల్లో వైద్యం అందించారు. క్యాన్సర్ వ్యాధికి గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. క్యాన్సర్ వ్యాధి వచ్చిందనే మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు. మనస్తాపంతో అధిక మొత్తంలో ఐరన్ ట్యాబెట్లు మింగింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి భర్త రామచంద్రం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చికిత్స కోసం ఖర్చులు ఎక్కువగా అవుతుండడంతో అప్పులు చేసి వైద్యం చేయించుకోలేక ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి భర్త రామచంద్రం, ఇద్దరు కొడుకులు ఉన్నారు. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పోలీస్ ఫైరింగ్ క్యాంప్‌ను పరిశీలించిన సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ రూరల్, జూలై 30(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని వివిధ హొదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులకు మరియు పోలీసులకు మూడు రోజుల ఫైరింగ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం ఎలగంధల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఫైరింగ్ క్యాంప్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షించారు.




## తెలుగు హిందీ భాష ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలి

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం భూపతి పూర్ ఉన్నత పాఠశాల లో పాఠశాల విరామ సమయంలో రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సర్దుబాటు, డిప్యూటేషన్, నియామకాల్లో, సర్దుబాటు, డిప్యూటేషన్స్ లలో 200 పైన సంఖ్య గల పాఠశాలలకు అదనపు తెలుగు, హిందీ, అన్ని సబ్జెక్టులకు పోస్టులు మంజూరు చేయాలని విరామ సమయంలో పాఠశాల సందర్శనకు వచ్చిన మండల విద్యాధికారి శ్రీపతి వినతి పత్రం అందజేసి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుక పోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు వెంకట రమణీ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, వసంతరావు, సయీద్ పాషా, జోంగోని రాజేశం, శంకరయ్య, నీలిమ, జంగిలి రాజేశం, కూరగాయల సురేష్, సుజాత, ధనలక్ష్మి, నారాయణ, రమేష్, గంగాధర్, మారుతి, నరహరి కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అంత గుంతలు, బురద రాకపోకలు ఎలా ?



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో సిసి రోడ్డు నుండి సంధిలో మందుల నరేష్ ఇంటినుండి పక్క నుండి పాత నర్సరీ వరకు ఉన్న మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడి బురద మయంగా మారింది గుంతలో నీరు నిల్వ ఉండడం తో పూర్తీ ఇబ్బందిగా మారింది ,రాకపోకలకు ప్రజలు కాలనీ వాసులు అవస్థలు ఎదుర్కొ కుంటున్నారు బురదలో వాహనాలు స్కిడ్ అయి పాడి గాయాల పలు అయినా సందర్భాలు కూడ ఉన్నాయి సదురు పురపాలక సంఘం అధికారులు స్పందించి ఇట్టి రొడ్డును మరమ్మత్తు చేయించాలని లేదా సీసీ రోడ్డు వేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



## అయోధ్య గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం అయోధ్య గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు, అప్డేట్ కొరకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 5- 7 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ కు ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచితంగా ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. 7 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు సాధారణ రుసుముతో అప్డేట్ అదేవిధంగా గ్రామ ప్రజలు బయోమెట్రిక్ అప్డేట్, ఫోన్ నెంబర్,చిరునామా, పుట్టిన తేదీలో మార్పులు సాధారణ రుసుముతో చేయబడును అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అయోధ్య మాజీ గ్రామ సర్పంచ్ జీవన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంగజల, గ్రామ కారోబార్ రాజేందర్ మరియు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడలో విషాదం..ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే (ఉంగురాల) శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకున్నట్లు సమాచారం. మృతుడికి సంతానం లేదు, భార్యతో కలసి వేములవాడలోనే ఉంటున్నాడు, విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.